# నాలుగు రోడ్ల కూడలిలో

అక్కడ నాలుగు రోడ్లూ కలుస్తాయి.

ముఖ్యమైన సెంటరు-పట్టణానికి.

బస్సుకోసం పడిగాపులు పడివుండాలి.

పది నిముషాలకి ఒక బస్సు వస్తూనే వుంటుంది.

పోతూనే వుంటుంది.

జీవితాన్ని అమ్ముకుని ఆఫీసులో పని చేస్తూండేవాళ్ళు ఒకర్నొకరు తోసుకుంటుంటారు. ఇందరి ముందుగాపోవాలని ఎంతసేపైనా నిలబడాలి.

నాకు ఇంటితొందర ఏమీ లేదు. పోనీలే పాపం, ఐదారు మైళ్లనుంచీ పొద్దున్నెప్పుడో ఎనిమిదింటికి బయలుదేరి వచ్చివుంటారుకదా అని వాళ్ళంటే నాకు జాలి. ఇంటిదగ్గర వాళ్ళ పాపలు ఎదురుచూస్తుంటారు. వీళ్ళు వెళ్ళి హాయిగా విశ్రమించటానికి వీలులేదు కదా-మళ్ళీ మార్కెట్ కు పోవాలి. లేకపోయినా, ఏదో పని వుంటుంది. నాలాగా కుర్చీలో కూర్చుని ఒక్క సిగరెట్ కాల్చుకుని ఈ జంఝాటమంతా క్షణంసేపైనా మరచిపోవటానికి వీలుండదుకదా అని నేను వాళ్ళను చూసి జాలిపడుతుంటాను. యాభైయేళ్ళ ముసలాయనదగరనుంచీ పాతికేళ్ళ కుర్రాడివరకు బస్సెక్కటానికంతగా ఎందుకు తహతహలాడుతారో నాకు అర్థం కాని విషయమైపోయింది. ఇది రోజూ వుండే కార్యక్రమమే నాయె. ఇవాళ ఏమైనా క్రొత్త సంగతా ఇది? అయినా వాళ్లు అలాగే రోజూ త్రోసుకుని, తొక్కుకుని నానా ఇదవుతారు. నేనుమాత్రం నిర్లిప్తుడిలా నిల్చుని ఆకాశంలోకి చూస్తూ ఐదారు బస్సులు పోయేవరకూ కాలం గడిపేస్తాను. తరువాత ఎప్పుడో వీలు చూసుకుని రూమ్ చేరుకుంటాను.

ఇదీ నా అలవాటు;

దీనికి భంగం లేదు,

వాళ్లలాగే తొందరపడవలసిన అవసరమూ నాకు లేదు.

వాళ్లకున్న అదృష్టాలలో ఒక్కటీ నాకు లేదు.

నాకోసం ఇంటివద్ద ఎదురుచూసేవాళ్ళు ఎవరూ లేరు.

నా అలనా పాలనా ఎవరూ పట్టించుకోరు.

నా రూమ్మేటు శంకరంమాత్రం పొద్దుపోయి రూమ్ చేరుకుంటే, సినిమాకు పోయినావా? అని యేడుపుముఖం పెట్టి అడుగుతాడు. నా వేడుపు వాడిది!

అంతేగాని తిండికోసమైనా నాకోసం కాచుకుని వుండడు. ఆ పనిపిల తెచ్చిన క్యారియర్ ను రెండు పెట్టి భాగించి ముందుగా తినేసాడు. ఎప్పుడో నేను పోయి, ఆ చల్లారిపోయిన పదార్థాలని రుచి చూడాల్సివుంటుంది. అప్పుడప్పుడు నాకు కోప మొస్తుంటుంది. దిగులు వేస్తుంది. ఎవరికోసమని ఇంతశ్రమ పడాలి! ఎవరికోసం బ్రతకాలి? ఎందుకిలా రోజులు గడిచిపోతున్నాయి అని ప్రశ్నించుకుంటాను.

## "మంజుశ్రీ"

సరే మరి ఎవరికెలా రాసిపెట్టివుందో అలానే జరుగుతుందిమరి అని శుష్కవేదాంతాన్ని మననం చేసుకుని సరిపెట్టుకుంటుంటాను.

ఇలానే గడచిపోతున్నది జీవితం.

ఒక రోజు ఆ నాలుగురోడ్ల కూడలిలో బస్సుకోసం అక్కడ చేరిన పదిమందిలో నేనూ ఒకణ్ణిగా నిల్చున్నాను. ఆశ్చర్యం, నా బాల్యస్నేహితుడు రామారావు కన్పించాడు. నాకు కొండంత సంబరమైంది.

వాణ్ణిబరబరా ఈడ్చుకొని కాఫీకిలాక్కుపోదామని ప్రయత్నించాను. వాడు ఏడుపుముఖం పెట్టి 'బస్సుపోతుంది' అని గునిశాడు. అయినా వాణ్ణి నేను వదిలిపెట్ట దలచలేదు. బాల్యస్నేహితుడాయిరి. ఎన్నోనాళ్లతరవాత కనపడ్డాడు. నాకు ప్రాణం లేచివచ్చినట్లయింది.

కాఫీ తాగుతూ ఒక్కొక్కటే విషయం అడిగి కనుక్కుంటున్నాను. అప్పటికే నాలుగుబస్సులు పోయినయ్. కాఫీ తాగే చోటునుంచి బస్ స్టాండు కనపడుతూనే వుంటుంది, టైమ్ చూసి 'అరా!' అని గాభరాపడ్డాడు.

"ఏం అంత, ఏం ముంచుకుపోయిందోయ్! సినిమాకు వెళదాం ఇవాళ," అన్నాను.

వాడు విచారంగా ముఖంపెట్టి మళ్ళీ "నేనిక్కడే వుంటాను గదురా! ఇహ రోజూ కలుసుకోవచ్చును. మరెప్పుడైనా పోదాంలే" అన్నాడు.

"ఏమిటోయ్ విశేషం?" అన్నాను.

"మా ఆవిడ ఎదురుచూస్తుంటుంది. నేను ఆలస్యంగాపోతే దిక్కుమొహం వేసుకుని వుంటుంది పాపం" అన్నాడు.

నాకు అమాంతం హుషారువచ్చి వాడి వీపుమీద గట్టిగా ఒక్క చరుపు చరచి 'చెప్పావుకావు!' అని సంతోషం ప్రకటించబోయాను. ఇంకా సంతోషం యెక్కువై హాయ్! హాయ్! అందామనికూడా అనుకున్నాను. కాని వాడిముఖం గొప్పవేదాంతిముఖంలా మారిపోవటంతో కాస్త తగ్గి వివరించమన్నట్లుగా చూశాను.

"నిన్ను చూస్తే నాకు ఈర్ష్యగా వుందిరా" అన్నాడు మొట్టమొదటే.

"హోరిపిడుగా! తాడూ బొంగరమూ లేకుండా వెయ్యేళ్ళు ధనంలో వర్ధిల్లేవా



కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు:
మెసర్సు సీతారామ్ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.

# ★ నాలుగ్రోడ్ల కూడలిలో ★

"కోటి వాణ్ణి చూసి నీ కెందుకురా యీర్ష్య?" అన్నాను.

"నీకు విసుగూ చింతా లేదు. సంపాదించుకుంటావు. సంపాదించుకుంది నీ భాగం వరకైనా (తల్లిదండ్రుల భాగం వదిలేసి) నీ ఇష్టం వచ్చినట్టు ఖర్చుపెట్టుకుంటావు. సినిమాకు పోదాం రమ్మని ఎంత నిర్విచారంగా నన్ను ఆహ్వానించావో చూడు! నా విషయం అలా కాదే! అర్ధాంగి అలుగుతుంది నేను నీతో సినిమాకు వస్తే—నాయనా! నీకు నేనో సలహా ఇస్తున్నాను విను. ఇప్పుడిప్పుడే ఈ రొంపిలో దిగకు హాయిగా, నిర్విచారంగావుండు. ఎందుకొచ్చిన బెడద ఇది! అబ్బ ఎంత కష్టపడుతున్నానో చెప్పలేను" అన్నాడు.



కంచి దేవాలయ దృశ్యం

—ఫోటో: పి. సుదర్శనశాస్త్రి]

బస్సువచ్చి ఆగింది ఒక్క ఖాళీమాత్రమే వుందట. వాణ్ణి తోస్తూ ఎక్కించి నేను ఆలోచనలో పడ్డాను.

నాకు ఈ మధ్య ప్రతివాళ్ళూ ఇదే సలహా ఇస్తున్నారు. "ఆర్ యూ మేరీడ్?" అని అడిగి, నేను లేదని తలవూపితే, నన్ను తెగ మెచ్చుకుంటున్నారు. ఎందుకో నాకు అర్థం కావటం లేదు. అంతకష్ట పరంపరలతో కూడుకొని వుంటుంది కాబోలు వైవాహిక జీవితం! ఆఖరుకు మా అమ్మ కూడా "ఆలా బిడ్డా లేనివాడివి, నీకెందుకురా మనోవ్యథ?" అని పాడటం వొకటి రెండుసార్లు విన్నాను. ఆలూ బిడ్డలూ వుంటే మనోవ్యథ వుంటుందా? ఛీఛీ ఇదేం పాట.

రామారావు కేం కష్టం వచ్చింది?

పెళ్ళయిం తర్వాత పాత్రంలా బలిశాడు.

అయినా, ప్రతివాళ్ళకూ ఇది వొక ఫ్యాషనైపోయింది! ఫలాని పరీక్ష ప్యాసైనవాళ్ళు రొమ్ము విరుచుకుని అబ్బ ఆ పరీక్ష ఎంత కష్టం అని వర్ణిస్తారు. అంతేకాని "అతి సులభం, చాలా తేలిక నువ్వుకూడా కూర్చో పరీక్షకు" అని సలహా ఇవ్వరుకదా! ఈ పెండ్లిళ్ళు అయినవాళ్ళు కూడా అంతే. అందరికీ అలాంటి సలహాలు ఇస్తేకాని వాళ్ళకు వో రకమైన తృప్తి వుండదు కాబోలు!

అయినా నా కిదంతా ఎందుకు?

ఊరికే రామారావు చెప్పిపోయిన దాని మీద ఇన్ని ఊహాతరంగాలు లేచినయ్.

ఆలస్యం ఎలాగూ అయిందికదా అని ఆ వాళ సినిమాకు పోయాను. అక్కడ ఎంత మంది ఎంతచక్కా చిరునవ్వులు చిందించుకుంటూ ఆలూ-మగలూ సినిమాకు వచ్చారనుకున్నారు? అందులో తృప్తి లేనట్టేనా? ఏమో!

నాకు వాళ్ళనుచూస్తే ఏమిటోలా అనిపించింది. రూమ్ చేరుకునేసరికి తొమ్మిదైంది.

ఒళ్ళు ఉక్కగా వుంది. బాత్ రూంలోకి పోయి కుళాయికింద శరీరాన్ని చేర్చి సన్నటి నీళ్ళు ధారగా శరీరాన్ని తడుపుతుంటే చలికి వణికిపోయాను.

అప్పుడు నా కనిపించింది.

రామారావు గుర్తొచ్చాడు.

చకచకా బట్టల్ని వేసుకుంటూనే

వాడు. వాళ్ళావిడ వీపుగుద్ది వుంటుంది. ఎదురుగ్గా కూచుని అన్నం పెట్టి వుంటుంది. ఫలాని నవల్లో నాయికివలె ఇంకొ స్త తిన మని బ్రతిమిలాడి వుంటుంది. నాకు నవ్వొచ్చింది. వాడు చెప్పిన వేదాంతానికి. నా క్యారియర్ భోజనంలాంటిది కాదు వాడి జీవితం.

నేను రోజూ బస్సుదగ్గర వాడికోసం చూస్తూనే వున్నాను. అయితే ఆఫీసు వదలగానే వురుకులు పరుగులమీద వచ్చి తోసుకుని యుద్ధంచేసి బస్సులో వెళ్లిపోతున్నాడులా వుంది.

తరువాత నాలుగురోజులకు కన్పించాడు తతగాత్రుడికి మల్లే. నే నేమీ అడక్కముందే "మూడుబస్సులు వెళ్ళిపోయాయి" అన్నాడు పెద్దవిచారంతో.

నాకు తమాషా చెయ్య బుద్దేసింది.

"ఓరే నేను ఇవాళ ఓ పెళ్లి సంబంధం చూసివచ్చాను. పిల్ల బాగానే వుంది," అన్నాను.

వాడు సూటిగా ప్రశ్నించాడు:

"నీ జీత మెంత?"

"ఎనభైఅరూ," అన్నాను.

"నాయనా నే చెప్పేది వినరా. నువు కూడా ఈ రొంపిలో దిగకు. నా హృదయపూర్వకమైన సలహా ఇది. ఎందుకు ఇరుక్కుంటావు? ఇంకొ నాలుగేళ్ళు పోనీ—విను—విను" అని మొరపెట్టుకున్నాడు.

వాణ్ణిచూసి నాకు జాలైంది.

"అంతా తమాషారా" అన్నాను

బస్సు వచ్చింది. వాణ్ణి లోపలికి నెట్టటానికి నేనూ శ్రమ పడాల్సి వచ్చింది. నాకేం తొందరలేదు. నేనెప్పుడు వెళ్ళినా ఫరవాలేదు. రామారావు వర్ణించినట్లుగా నాకు రొంపిలేదుగా మరి.

తరువాత నాలుగు రోజులకు రామారావు మళ్ళీ కన్పించాడు. తిరిగి అలానే విచారంగా ముఖం పెట్టి:

"మూడు బస్సులు వెళ్లిపోయాయి" అన్నాడు. ఈసారి వాడంటే నాకు సానుభూతిలేదు. కారణం? చెబుతను! వాడి చేతిలో అరిటాకు దొప్పతో సంపెంగ పూలున్నాయి. మంచివాసన పక్కనున్న వాళ్ళకి మత్తు కలుగచేస్తున్నాయి. ఆ చేతిలో రెంటే రెండు చక్రకేళీలున్నాయి. నన్ను చూశాడు కదా? ఒకటైనా నాకిస్తేనేం – పోనీ మాటవరసకు సంపెంగపూలూ – చక్రకేళీలూ నా కెందుకు? నేనేం చేసుకుంటాను? చంకలో అందమైన అమ్మాయి ముఖచిత్రంతో వారపత్రిక వుంది. వాళ్ళు దాన్ని చదువుకుంటారు గామోసు.

నన్ను చూసి నవ్వి "భలేకథలు రాస్తున్నావుగాని, ఆ శృంగారమంతా కథల్లోనేరా నాయనా, సంసారమంటే రొంపి. మరే మనుకున్నావో. దీనిలోనూ నీ కథ వుందిరా, వుంది. మా ఆవిడకు చెప్పానులే. పెళ్ళి కాలేదంటే ఆశ్చర్యపోయింది"

వాడు తెగనవ్వుతున్నాడు. నాకు చిన్నతనమైంది. అయినా నేనూ నవ్వాను. ఒక్క సంపెంగ పువ్వు అడుగుదామనుకున్నాను.

అయినా నా కెందుకు—?

నాకు వాడు సంసారం రొంపి రొంపి అనటం మహాకోపం తెప్పించింది. ఏమిటో వీడి వుద్దేశం. గట్టిగా అడిగి తేల్చుకుందామనుకున్నాను.


ఇంతలో బస్సు వచ్చింది.

మహా ఆత్రపడ్డాడు బస్సులో జొరబడటానికి.

ఆ రొంపిలోకి పోవటానికి ఎందుకో ఇంత ఆరాటం. ఒక్క క్షణం హాయిగా బయట వుండకూడదు?

వాడు బస్సులో వెళ్ళిపోయాడు. తరువాత నేనూ ఒక బస్సులో పోయాను.

బస్సులో వున్నంతసేపూ నేను ఆలోచించాను. ఇంకా సంపెంగపూల వాసన నన్ను వెన్నాడుతూనే వుంది. రామారావు నాకు నిజం చెప్పటంలేదా? ఇందులో ఏదో రహస్యముంది. వాడు నన్ను మోసగిస్తున్నాడు. వాడి జీతమూ ఎనభైఆరు రూపాయలే! ★



మీరు

రామునిపై ఆధారపడవచ్చును

ఏమన—ఒక చిన్న వస్తువునుండి పెద్ద ట్రాక్టరువరకు క్రొత్తవానివలె అగుపడునట్లు చేయును. మంచి పరికరములవలన మంచిపని రాబట్టగలమని రామునికి తెలియును. కాబట్టి అతను సానెబట్టుటకు మరియు మెఱుగు పెట్టుటకు కార్బోరండమ్ యూనివర్సలు వారిచే యుత్పత్తి చేయబడిన సానరాళ్లనే ప్రత్యేకముగా వాడును. ఇవి ప్రపంచమందలి మంచి రకములకు సాటియై యున్నవి.

కార్బోరండమ్ యూనివర్సలు వారి ఉత్పత్తి పరికరములు (Bonded Abrasives) సానరాళ్లు; పదునుపెట్టురాళ్లు; అరుగదీయు రాళ్లు, మెఱుగుపెట్టు రాళ్లు; గ్రైన్‌డింగు కాంపౌండు మొదలగునవి.

ఈ ట్రేడ్‌మార్కు శ్రేష్ఠమగు వివిధ రకములగు సానరాళ్లకు నిలుమను.

CUZ-33 TG

కార్బోరండమ్ యూనివర్సల్ లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: "స్వాస్తిక్ హౌస్" 106, అర్మీనియన్ స్ట్రీట్, టెలిఫోను: 2941 (4 లైనులు) కార్ఖానా: తిరువత్తియూర్, మద్రాసు

—— పంపకపుదార్లు: ——

| | | |
|---|---|---|
| మెస్సర్స్ విలియం జాక్సు అండ్ కో, లిమిటెడ్. | మెస్సర్స్ స్కాట్ అండ్ పిక్‌స్టాక్ ప్రైవేటు లిమిటెడ్. | మెస్సర్స్ ఎచ్. ఎస్. కాక్సు అండ్ కో, ప్రైవేట్ లిమిటెడ్. |
| కలకత్తా-1. బొంబాయి-1. మద్రాసు-1. న్యూఢిల్లీ. బెంగుళూరు-1. కాన్‌పూర్. | కలకత్తా-1. బొంబాయి-1. మద్రాసు-1. బెంగుళూరు. కాన్‌పూర్. హైదరాబాద్-(దక్కన్) | 24, రామ్‌పార్ట్ రో, బొంబాయి. (ప్రత్యేక రకాలకు మాత్రమే) |